***Newspaper clippings:***

February 25, 2024 | West Godavari



ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

### బెంగళూరు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ బబ్రతా దాస్

తాడేపల్లిగూడెం రూరల్,ఫిబ్రవరి 24: విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక విద్యను అభ్యసించాలని అప్పుడే మారుతున్న పోటీ ప్రపంచంలో ముందుకెళ్తారని బెంగళూరు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ బబ్రతాదాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన ట్రిపుల్ఈ 2024 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మరో విశిష్ట అతిథి నేతాజీ సుబాష్ చంద్రబోస్ వర్శిటీ (న్యూఢిల్లి) డైరెక్టర్ డాక్టర్ ప్రేరణా గౌర్ మాట్లాడుతూ వివిధ దేశాలు, రాష్ట్రాల ప్రొఫెసర్‌లు, రీసెర్చ్ విద్యార్థులను ఒకేవేదిక మీదకు తెచ్చి ఆవిష్కరణలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. వీటి ద్వారా మన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కళాశాల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ పేపర్స్ ప్రదర్శన వల్ల తమ కళాశాల విద్యార్థులకే కాకుండా మన ప్రాంతంలోని ఇతర పాటశాలల విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ ఎండీ ఇస్మాయిల్, కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.ప్రాజెక్టుల ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల, యూఎస్, యూకేల నుంచి 80 ప్రాజెక్టులను 180 మంది విద్యార్థులు ప్రదర్శించారు.

epaper.eenadu.net

## సాంకేతికత అందిపుచ్చుకోవాలి



డ్రోన్ పనితీరు తెలుసుకుంటున్న విద్యార్థులు

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ట్రిపుల్ ఐటీ బెంగుళూరు డైరెక్టర్ డిబబ్రతా దాస్ అన్నారు. పట్టణంలోని శశి ఇంజినీరింగ్ కళాశాలలో సామాజిక, స్థిరమైన ఆవిష్కరణలపై 2024 ఐఈఈఈ అంతర్జాతీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలతో విద్యార్థులు మెరవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపల్ మొహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

Date : 25/02/2024
EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI )
PageNo :